

మెదడుకు మేత.. మీకేనా?

# కరెంట్ మీటర్

1 యునైటెడ్ కింగ్‌డమ్‌లో జరిగిన 'మిస్ టీన్ గెలాక్సీ పేజెంట్' అందాల పోటీల్లో దక్షిణాసియా తరఫున తొలి విజేతగా రికార్డు సాధించిన సిద్దిపేట జిల్లాకు చెందిన యువతి ఎవరు?

2 భారత్, అమెరికా దేశాల త్రివిధ దళాలు ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడలో మార్చి 30 నుంచి 14 రోజులపాటు ద్వైపాక్షిక సైనిక విన్యాసాలు నిర్వహించాయి. వీటిని ఏ పేరుతో పిలుస్తారు?

3 గణితశాస్త్రంలో అత్యున్నతమైన పురస్కారం ఏబెల్ ప్రైజ్. నార్వేజియన్ అకాడమీ ఆఫ్ సైన్స్ అండ్ లెటర్స్.. 2024 సంవత్సరానికి గాను ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం ఎవరికి ప్రకటించింది?

4 రోజురోజుకు పెరుగుతున్న వాహనాల రద్దీని నివారించడం, కాలుష్యాన్ని తగ్గించే లక్ష్యంతో అమెరికాలోని ఓ నగరంలోని ప్రముఖ ప్రాంతంలో కార్లపై 'రద్దీ రుసుము' వసూలు చేయాలని నిర్ణయించారు. ఆ ప్రాంతం ఏది?

5 బి.నరసింగరావు దర్శకత్వం వహించిన 'దాసి' చిత్రానికి ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్‌గా జాతీయ పురస్కారం గెలుచుకున్న వ్యక్తి ఏప్రిల్ 1న మరణించారు. మిర్యాలగూడకు చెందిన ఆ కాస్ట్యూమ్ డిజైనర్ ఎవరు?

6 బ్రిటిష్ పరిపాలనా కాలంలో భూమిపై వాతావరణానికి సూర్యుడి వేడి ఎలా కారణమవుతుందనే సమాచార సేకరణకు 1899 ఏప్రిల్ 1న ఓ ఖగోళ పరిశోధన కేంద్రాన్ని నిర్మించారు. ఈ ఏడాది 125వ వ్యవస్థాపన దినం జరుపుకొన్న ఆ కేంద్రం ఎక్కడ ఉంది?

7 ఇటీవల థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో జరిగిన 45వ అంతర్జాతీయ మోటార్ షోలో ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ బైక్‌ను ప్రదర్శనకు ఉంచారు. ఒక్కసారి చార్జింగ్ చేస్తే గంటకు 200 కిలోమీటర్ల వేగంతో 720 కిలోమీటర్లు ప్రయాణించగలిగే ఈ బైక్ పేరేంటి?

8 ప్రజాస్వామ్య రాజ్యాలకు ఎన్నికలే ప్రాణం. అయితే, స్థానిక సంస్థలు మొదలుకుని రాష్ట్రపతి వరకు వివిధ ఎన్నికల్లో 238 సార్లు పోటీచేసిన వ్యక్తి ఒకరు మళ్లీ వార్తల్లో నిలిచారు. ప్రపంచంలోనే అత్యధిక ఎన్నికల ఓటముల రికార్డు తన పేరిట నమోదు చేసుకున్న ఆ వ్యక్తి ఎవరు?

9 ఇటీవల బ్రెజిల్‌లో పశువుల అమ్మకాల్లో ఓ ఆవు ప్రపంచంలోనే అత్యధిక ధర... 40 కోట్ల రూపాయలు పలికింది. నెల్లూరు జాతికి చెందిన ఈ ఆవు పేరేంటి?

10 ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ (ఫిక్కీ) లేడీస్ ఆర్గనైజేషన్‌కు... 2024–25 ఆర్థిక సంవత్సరానికి జాతీయ అధ్యక్షురాలిగా ఎవరు నియమితులయ్యారు?

















జవాబులు

1. సుహానీరావు
2. టైగర్ ట్రయంఫ్– 24
3. ఫ్రాన్సుకు చెందిన గణితశాస్త్రవేత్త మిచెల్ తలగ్రాండ్
4. న్యూయార్క్ నగరంలోని మన్‌హట్టన్ ప్రాంతం
5. పిట్టంపల్లి సుదర్శన్
6. తమిళనాడులోని కొడైకనాల్ సోలార్ అబ్జర్వేటరీ
7. ఫెలో టూజ్
8. తమిళనాడులోని మెట్టూరుకు చెందిన కె.పద్మరాజన్
9. వయాటినా– 19ఎఫ్4 మరా ఇమోవీస్
10. జయశ్రీ దాస్ వర్మ